ప్రజాశక్తి
శుక్రవారం 5 సెప్టెంబర్ 2025 8 పేజీలు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

వైద్యశాఖలో అవినీతి తిమింగలాలు..!

జిల్లా వైద్యఆరోగ్యశాఖలో అవినీతి తిమింగలాలు ఆడిందే ఆట...పాడిందే పాటగా సాగుతోంది...ఏళ్ల తరబడి ఇక్కడే తిష్ట వేసిన కొందరు అధికారులు శవాలను వదలడం లేదు.. చనిపోయిన వారికి ప్రభుత్వం నుంచి అందాల్సిన సాయం కోసం బేరాలు పెడుతున్నారు... నెలల తరబడి పెన్షన్, గ్రాట్యూటీ, ఎరన్ లీవ్స్ వంటి కోసం చెప్పులరిగేలా తిరుగుతున్నా కరుణించడం లేదు... ఉన్నతాధికారులు ఆదేశించినా, స్వయంగా ప్రజాప్రతినిధులు చెప్పినా పట్టించుకోవడం లేదు... కనీసం 10 శాతం కమీషన్ ఇస్తే చూస్తాం అంటూ నీచంగా వ్యవహరిస్తున్నారు....ఇక్కడ నుంచి బదిలీ అయినప్పటికీ చిల్లర మరిగిన కేటు గాళ్లు డిప్యుటేషన్లపై ఇక్కడే ఉంటున్నారు. ఈ కార్యాయలంకు వెళ్లాలంటే భయపడిపోతున్నారు..

- శవాలపైనా చిల్లరకు ఆరాటం .
- 30 నెలలుగా సాయం కోసం పోరాటం
- అధికారులంటే భయం లేదు
- ఏళ్ల తరబడి ఇక్కడే తిష్ట

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ఆరోగ్యశాఖకు అనారోగ్యం పట్టింది.. నెల్లూరు నగరంలో జిల్లా డిఎంఅండ్‌హెచ్‌ఒ కార్యాలయం అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయిందనే విమర్శలున్నాయి. ఇక్కడ ఉన్నతాధికారులు తరుచూ మారుతున్నా ఇక్కడే ఉన్న కొందరు వ్యక్తులు ఈ శాఖను వదలడం లేదు. లంచాలు మరిగిన కొందరు ఉద్యోగులు మొత్తం ఆశాఖనే శాసిస్తున్నారు. ఒక వేళ బదిలీ చేసినా, మళ్లీ అదే స్థానాలకు డిప్యుటేషన్‌పై వస్తున్నారు. డిఎంఅండ్‌హెచ్‌ఒ చెప్పినా కథలు చెబుతూ , తమకు రావాల్సింది వచ్చాకే ఫైళ్లు కదులుతున్నాయని తెలుస్తోంది. జిల్లాలోని వైద్యులు, ఇతర సిబ్బంది ఇక్కడకు రావాలంటే భయపడి పోతున్నట్లు తెలుస్తోంది. ఇక్కడ ప్రధానంగా బిల్లులు, పిఎఫ్,

గ్రాట్యూటీ, లీవ్స్ వంటి పనులు ప్రధానంగా అకౌంట్ సెక్షన్‌లోనే ఉంటుంది. ఇక్కడ ఉన్న ఇద్దరు, ముగ్గురు అధికారులు మొత్తం కార్యాలయాన్ని నడుపుతున్నారనే విమర్శలున్నాయి. ఆశాఖ ఉన్నతాధికారులు చెప్పినా ఏ ఒక్క ఫైల్ ముందుకు కదలడం లేదని తెలుస్తోంది. ఇక్కడ పనిచేసే అధికారులు ప్రయివేటు వ్యక్తులతో కలిసి , బాధితులతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి, తమ వాటా

▶ 2లో



9న అతిథి అధ్యాపకులకు ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల9న కంప్యూటర్ సైన్స్ (1 పోస్ట్), పొలిటికల్ సైన్స్ (1 పోస్ట్), తెలుగు (1 పోస్ట్), డిపార్ట్మెంట్స్ లలో పనిచేసేందుకు అతిథి అధ్యాపకుల కోసం (గెస్ట్ ఫ్యాకల్టీ) ఇంట ర్వ్యూలు నిర్వహిస్తున్నామని అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లుగా కళాశాల ప్రిన్సిపాల్ ఎం. రవి కుమార్ తెలిపారు. సంబంధిత పీజీ సబ్జెక్ట్‌లో కనీసం 55 శాతం మార్కులు సాధించిన వారు (ఎస్సీ, ఎస్టీ విభాగాన్ని చెందినవారికి 50శాతం) తమ దరఖాస్తులు కళాశాల ప్రిన్సిపాల్‌కు అందజేయాలని కోరారు.

లడ్డూ @రూ. 25 వేలు

ప్రజాశక్తి- వలేటివారిపాలెం :వినాయకుడు లడ్డు పాటను రూ. 25, 500 మండలంలోని చుండి లో ఏర్పాటుచేసిన వినాయకుడు లడ్డూ పాటను అదే గ్రామానికి చెందిన ముతకని నాని అనే భక్తుడు రూ. 25500కు దక్కించుకన్నాడు. వినాయకుడు లడ్డు పాట భక్తులు పోటాపోటీగా పాడారు ఆ పోటీలో నాని అనే వ్యక్తి 25,500 రూపాయలకు పాటను దక్కించుకున్న నానిని లడ్డుతోపాట టపాసులతో ఊరేగింపుగా తీసుకెళ్లారు.

సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న దృశ్యం

పాఠశాలకు ప్లేట్లు బహూకరణ

ప్రజాశక్తి -గుడ్లూరు : గుడ్లూరు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రూ. 20 వేల విలువైన భోజనం ప్లేట్లు దాత సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు గొర్రెపాటి వెంకటేశ్వర్లు గురువారం అందజేశారు. హై స్కూలు ప్రధానోపాధ్యాయులు పి.వి రామ్మోహన్ అధ్యక్షతన మందస్తు ఉపాధ్యాయ దినోత్సవం ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించారు. సర్వేపల్లి రాధాకష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులు బి వెంకటేశ్వర్లు ఆర్ రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.

దుకాణాలలో తనిఖీ చేస్తున్న దృశ్యం

దుకాణాలలో తనిఖీ

ప్రజాశక్తి - కార్పొరేషన్ : నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ స్థానిక మద్రాస్ బస్టాండ్ ప్రకాశం పంతులు మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్, చేపల మార్కెట్ సమీపంలోని షాపింగ్ కాంప్లెక్స్, జలపుష్ప భవన్, సౌదాగర్ షాపింగ్ కాంప్లెక్స్ లలోని అద్దె షాపులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అద్దె షాపులను వేలం దారులు నిర్వహిస్తున్నారా లేక సబ్ లీజుకు ఇచ్చి నిర్వహిస్తున్నారా అని షాపుల నిర్వాహకులను వాకబు చేశారు. షాపుల అద్దె బకాయిలు క్రమం తప్పకుండా నగర పాలక సంస్థకు చెల్లించాలని, బకాయిలు ఉంటే ఉపేక్షించబోమని షాపు నిర్వాహకులకు కమిషనర్ సూచించారు. ఆయనవెంట నెల్లూరు నగర పాలక సంస్థ రెవెన్యూ అధికారులు, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

వైద్యశాఖలో అవినీతి తిమింగలాలు..!

(మొదటి పేజీ తరువాయి)

కోసం ఆరాట పడుతున్నారు. ఒక్క బిల్లు ఇక్కడ నుంచి మంజూరు కావాలంటే కనీసం 10 శాతం కమీషన్ ఇక్కడ పనిచేసే వ్యక్తులకు చెల్లించాల్సిందేనని తెలిసింది. సీనియర్ ఉద్యోగులు కావడం, అంతా తానై వ్యవహరించడంతో నాలుగు రోజులు ఉండి వెళ్లేవారు. తమకెందుకు లే అంటూ ఆశాఖ ఉన్నతాధికారులు మౌనంగా ఉండిపోతున్నట్లు సమాచారం.

రెండున్నరేళ్ల నుంచి పోరాటం..!

ఆరోగ్య శాఖలో పనిచేసే ఉద్యోగులకు ప్రభుత్వం రావాల్సిన ఏ బిల్లు , వీరికి కమీషన్ అందకపోతే బయటకు రావడం లేదని తెలుస్తోంది. ముత్తుకూరు పిహెచ్‌సిలో పనిచేసే ఇ. విల్సన్ 2023 ఏప్రిల్ 17న రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆయనకు ఇద్దరు పిల్లలు, భార్య ఉన్నారు. అప్పటి నుంచి తన భర్తకు రావాల్సిన పెన్షన్, టెర్మినల్ గ్రాడ్యువెటీ, ఎరెన్ లీవ్స్ ఇతర సదుపాయా కోసం డిఎంహెచ్ఒ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. భర్త పోయి పుట్టెడు దుఖంలో ఉన్న ఆమె ప్రభుత్వం రావాల్సిన బెనిఫిట్‌కోసం ఆ కార్యాలంయలో ఉన్నతాధికారులు, అకౌంట్ సెక్షన్‌లో సిబ్బంది చుట్టూ తిరుగుతూనే ఉంది. ఆర్టీలో అసిస్టెంట్ కమాండెట్‌గా పనిచేసి కుమారుడు తమ తండ్రికి రావాల్సిన బెనిపిట్‌కోసం

డిఎంహెచ్ఒ కార్యాలయం..

పోరాటం చేస్తున్నారు. డిఎంహెచ్ఒ, ఎఒ చెబితే అకౌంట్ సెక్షన్‌లో చెపుతుండగా ఏదో సాకు చూపుతూ ఫైల్స్ ముందుకు కదలడం లేదని తెలిసింది. మిలటరీ మందు, డబ్బు తీసుకున్నా తమకు కనీసం 10 శాతం కమీషన్ ఇస్తేనే ఫైల్ కదులుతోందని అక్కడ పనిచేసే కొందరు వ్యక్తులు ఖరాఖండిగా చెపుతున్నట్లు తెలిసింది. ఇప్పటికే కొంత నగదు ముట్టచెప్పినా ఫైల్ మాత్రం ముందుకు కదలడం లేదని సమాచారం. మాకు న్యాయంగా రావాల్సిన నగదుకు ఎందుకు లంచం ఇవ్వాలని అభ్యంతరాలు చెబుతుండడంతో మా రూల్స్ మాకుంటాయంటూ హెచ్చరికలకు దిగుతున్నట్లు తెలుస్తోంది. స్వయంగా నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆశాఖ ఉన్నతాధికారులకు చెప్పి పనిచేయాలని కోరినా తప్పులు తడకగా ఫైల్ పెట్టి మళ్లీ మూలన పడేసినట్లు తెలిసింది. వేధింపులు భరించలేక కన్నీరు మున్నీరవుతున్నారు. ఇదే కాదు . జిల్లాలోని వైద్యులు, సిబ్బంది డిఎంహెచ్ఒ కార్యాలయానికి రావాలంటే హడలిపోతున్నట్లు సమాచారం. ప్రతి బిల్లుకూ ఇక్కడ కమీషన్ ఇస్తేనే నగదు వస్తుంది లేదంటే అక్కడే మూలనపడి పోవా ల్సిందే. ఎంత పెద్ద వైద్యులైనా ఇక్కడ అకౌంట్ సెక్షన్‌లో గంటల తరబడి నిలబడాల్సిందేనని తెలిసింది.

ఆఫీసులో అవినీతి మాఫియా..!

డిఎంఅండ్‌హెచ్ఒ కార్యాలయంలో కొందరు వ్యక్తులు అవినీతి మాఫియా తయారైనట్లు తెలుస్తోంది. ఏ చిన్న పనికి వచ్చినా మంచి కాస్ట్లీ మందు, పార్టీలు, నగదు చెల్లించాల్సిందేనని సమాచారం. కొందరు వ్యక్తులకు పెట్టుకొని బాధితులతో మంతనాలు జరిపి, నగదు చేతికి అందిన తరువాత ఫైల్ ఉన్నతాధికారుల వరకు వెళుతున్నాయని తెలుస్తోంది. ఉన్నతాధికారి కొత్త కావడం, ఇక్కడ పనిచేసే ఇతర అధికారులకు పట్టు లేకపోవడంతో కొందరు ఉద్యోగులు , అధికారులు ఆడిందే ఆట, పాడిందే పాటగా సాగుతుందనే విమర్శలు ఉన్నాయి. ఉన్నతాధికారులు ఏం చెప్పినా కనీసం పట్టించుకోకుండా తమ పనులు , తమకు కావాల్సిన పనులు మాత్రమే చేసుకుంటారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఒక ఉద్యోగిని ఇక్కడ నుంచి బదిలీ చేస్తే మళ్లీ ఆఘమేఘాలపై ఇక్కడికే డిప్యుటేషన్ తెచ్చుకొని తమ వ్యాపారాలు తాము సాగిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. కలెక్టర్ జోక్యం చేసుకొని, ఈ కార్యాలయాన్ని గాడిలో పెట్టి, అవినీతి తిమింగాలకు బుద్ధి చెప్పాలని బాధితులు కోరుతున్నారు.

ఉద్యోగాలకు 'ప్రకాశం' విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-కందుకూరు

ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల మరోసారి ప్లేస్‌మెంట్ రంగంలో విజయకేతనం ఎగురవేసింది. కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో గురువారం కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ఆన్ క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో విద్యార్థులు భారీ స్థాయిలో ఉద్యోగాలు సంపాదించారు. పూణేకు చెందిన ప్రముఖ పారిశ్రామిక సంస్థ రాంచ్ పాలిమర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఈ డ్రైవ్‌లో పాల్గొని ప్రొడక్షన్ ఇంజనీర్ ఉద్యోగాల కోసం నియామక ప్రక్రియ చేపట్టింది. ఎంపిక విధానంలో సాంకేతిక రౌండ్, హెచ్‌ఆర్ ఇంటర్వ్యూ లను నిర్వహించారు. ఈ డ్రైవ్‌లో ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్,మెకానికల్ విభాగాలకు చెందిన 55 మంది విద్యార్థులు పాల్గొనగా వారిలో 45 మందిని

ఉద్యోగాలకు ఎంపికైన ప్రకాశం విద్యార్థులు

తుది దశలో ఉద్యగాలకి ఎంపిక చేశారు. ఇది కళాశాల విద్యార్థుల ప్రతిభ, నైపుణ్యాలకు నిదర్శనంగా నిలిచింది.ఈ సందర్భంగా కళాశాల కరస్పా ండెంట్ డాక్టర్ కె. విజయ శ్రీనివాస్ మాట్లాడుతూ కళాశాల స్థాపన నుండి పరిశ్రమలకు కావలసిన నైపుణ్యాలతో గుణవంతులైన ఇంజనీర్లను తయారు చేయడం మా ప్రధాన లక్ష్యమన్నారు. ఎంపికైన విద్యార్థులు భవిష్యత్తులో కూడా ప్రతిష్టాత్మక స్థాయిలో నిలుస్తారని విశ్వాసంగా ఉంది అని అభిప్రాయపడ్డారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చదలవాడ రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థుల కషి పట్టుదలతో పాటు అధ్యాపకుల నిరంతర మార్గదర్శకత వల్లే ఈ రోజు విజయం సాధ్యమైదన్నారు. ఎంపికైన వారికి హదయపూర్వక అభినందనలు తెలిపారు.ఈ డ్రైవ్‌ను ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ విక్రమ్, సాహిత్య, అకడమిక్ ఇన్‌చార్జ్ మీరావలి, సుమలత, భరద్వాజ్ విజయవంతంగా సమన్వయం చేశారు.

సమస్యలపై వైద్యులు ఐక్యంగా పోరాడాలి

కందుకూరు ఐఎంఎ సమావేశంలో పాల్గొన్న డాక్టర్లు

ప్రజాశక్తి-కందుకూరు

వైద్య వృత్తిలో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి వైద్యులందరూ ఐక్యం కావాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నాయకులు పేర్కొన్నారు. బుధవారం రాత్రి కందుకూరు వెంగమాంబ కళ్యాణ మండపంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సమావేశం జరిగింది. ఈ కందుకూరు సమావేశంలో పాల్గొన్న సీనియర్ డాక్టర్లు మాట్లాడుతూ వైద్యులపై కొన్ని సందర్భాల్లో జరుగుతున్న దాడులు, దుష్ప్రచారాలను డాక్టర్లు ఐక్యంగా ఉండి ఎదుర్కోవా లన్నారు. ఐఎంఏ ని బలోపేతం చేయాలని సూచించారు.కందుకూరు యూనిట్ ఐఎంఏ నూతన అధ్యక్షుడిగా డాక్టర్ బి సురేష్ ,సెక్రెటరీగా గుండ వరపు వెంకటేష్, వైస్ ప్రెసిడెంట్ గా డాక్టర్ ఎం సునీల్, జాయింట్ సెక్రటరిగా డాక్టర్ తానికోండ శైలజ, ట్రెజరర్ గా డాక్టర్ ఏ రాంబాబు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ వీరయ్య చౌదరి, ఒంగోలు జాయింట్ సెక్రెటరీ జెలాది మణి పాల్గొని మాట్లాడారు. కందుకూరుకు సంబంధించిన సీనియర్ డాక్టర్లు దన్యాసి మాలకొండయ్య, పి మల్లికార్జున రావు ,డాక్టర్ పూర్ణచంద్రరావు, శివకుమార్ రెడ్డి, మదుల, ఇక్బాల్ అహ్మద్ లను ఈ సమావేశంలో ఘనంగా సత్కరించారు.

సీనియర్ డాక్టర్లు శివకుమార్ రెడ్డి, మృదులలను సత్కరిస్తున్న దృశ్యం

9న రైతు సమస్యలపై ధర్నా

ప్రజాశక్తి -నెల్లూరు

జిల్లా కేంద్రంలో రైతాంగ సమస్యలపై ఈనెల 9న నిర్వహించే ఆందోళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రటరీ కొనిదల సుధీర్ కోరారు. వైసిపి సిటీ కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వంలో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతాంగ సమస్యలను పరిష్కరిస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం ఆ దిశగా ప్రయత్నం చేయడం లేదన్నారు. ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుందని దుయ్యబట్టారు.

CHANGE OF NAME

I, PUDI VENKATA LAKSHMIPATHY (OLD NAME), Resident of D.No.25-12-14,Police Colony, Revenue Ward No.25-11,Behind Current Office, Nellore-524003, SPSR Nellore District,A.P hereby declare that I have changed my name as

P.V.S.LAKSHMIPATHY

(New Name)

S/o P.V.S.RAMAMURTHY

Henceforth,I will be known as

P.V.S.LAKSHMIPATHY

IN THE COURT O F THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE, AT: NELLORE

F.D.P. NO. 52 of 2025

in

O.S. NO. 165 of 2015

BETWEEN:

M/s. NABSAMRUDDHI FINANCE LIMITED

...Petitioner/Decree-Holder

AND

Ushodaya Podupu Lakshmi Milk Chilling Centre &others

... JDrs 1 to 12

To,

1. Ushodaya Podupu Lakshmi Milk Chilling Centre, Rep. by its Managing Partner D. Vijaya Lakshmi. Ramannapalem Gate, Rajupalem Post, Kovvur Mandal, SPSR Nellore .
2. D. Vijaya Lakshmi, W/o. D. Adinarayan Reddy,
3. Baddela Anasuya, W/o. Sadananda Reddy,
4. Devalla Bhavitha, D/o. Adinarayan Reddy,
5. Baddala Soujanya, W/o. Jali Reddy,
6. Gopidi Savitri, W/o. Venkata ramana Reddy,
7. Alla Seetharamamma, W/o. Subbarami Reddy,
8. Gollamudi Seshamma, W/o. Venkata Subba Reddy,
9. Kukkala Sumathi, W/o. Pulla Reddy,
10. Katam Padma, W/o Govindaiah, Defendant No.2 to 10 are R/o. Madhya Kapu Veedhi, Allur Village & Mandal, SPSR Nellore Dist- 524315.
11. Mantri Nagendram, W/o. Nagaiah, R/o. H.No. 4-249, Majjekapu Veedhi, Allur Village & Mandal, SPSR Nellore
12. Devella Venkata Subba Reddy, S/o D. Balram Reddy, R/o. H.No. 4-5-21/1, Allur Village & Mandal, SPSR Nellore

PLEASE TAKE NOTICE THAT, THE ABOVE NAMED PLAINTIFF/DHr HAS FILED ABOVE Petition AGAINST YOU FOR recovery, You are avoiding to receive suit summons. Inspite of summons sent to you through Court and Post, the same were returned un served. Hence you are hereby informed that the above suit stands posted on 18 -09-2025. You are hereby summoned to appear in the above Hon'ble Court on **18-09-2025**, at **10.30** a.m. either in person or through an Advocate duly instructed, failing which the case will be heard in your absence and decided on merits.

//By order of the court//

SYED YAKOB

Advocate

Off: 8-3-228/671/A, Beside Madhuranagar Police Station, Rahmathnagar, Yousufguda, Hyderabad-45

ఎరువుల పంపిణీ విషయంలో నిర్లక్ష్యం తగదు

ప్రజాశక్తి-కోవూరు

రైతులకు సంబంధించి యూరియా పంపిణీ విషయంలో ఎరువుల డీలర్లు పారదర్శకత పాటించాలని సహాయ వ్యవసాయ సంచాలకులు అనిత అన్నారు. కోవూరులోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం ఐదు మండలాలకు సంబంధించిన ఎరువుల డీలర్లతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏ పరిధిలో రైతులు వ్యవసాయం సాగు చేస్తున్నారో ఆ పరిధిలోని డీలర్ల దగ్గర మాత్రమే రైతులు యూరియా కొనుగోలు చేసుకోవాలన్నారు. డీలర్లు యూరియా పంపిణీ విషయంలో సంబంధిత ఏవోలకు తప్పనిసరిగా సమాచారం ఇవ్వాలన్నారు. ఏ రోజు స్టాక్ వివరాలు ఆ రోజే ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. అదేవిధంగా ఎంతమేర స్టాక్ ఉందనే వివరాలను తప్పనిసరిగా స్టాక్ రిజిస్టర్లో పాటు స్టాక్ బోర్డులో కూడా ఏర్పాటు చేయాలన్నారు. ఈ సీజన్కు సంబంధించి ఎంతమేర

యూరియా వచ్చింది.. ఎంతమేర సరఫరా చేశాం అనే విషయం కూడా తప్పనిసరిగా స్టాక్ రిజిస్టర్లో నమోదు చేయాలన్నారు. యూరియా స్టాక్ రాగానే సంబంధిత మండల ఏవోకు డీలర్లు సమాచారం ఇవ్వాలన్నారు. గోదాముల్లో కూడా స్టాక్ వివరాలు ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలన్నారు. రైతుకు సంబంధించి విస్తీర్ణం ఆధారంగానే యూరియా పంపిణీ జరగాలన్నారు. రైతుకు సంబంధించి ఎటువంటి ఆధారం లేకుండా యూరియా ఇవ్వవద్దని ఈ సందర్భంగా ఆమె డీలర్లకు తెలిపారు. రానున్న సంవత్సరానికి సంబం ధించి ప్రణాళికలు కూడా యూరియా విషయంలో రూపొందించు కోవాలన్నారు. కార్యక్రమంలో ఐదు మండలాల మండల వ్యవసాయాధికారులు ఉన్నారు.

పాల ఉత్పత్తిని పెంచేలా దృష్టి సారించాలి

ప్రజాశక్తి–కోవూరు

గ్రామీణ ప్రాంతాల్లో పాడి రైతులు పాల ఉత్పత్తిని గణనీయంగా పెంచేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ కృష్ణమూర్తి మండలంలోని చెర్లోపాలెం గ్రామంలో గురువారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో రైతు సేవా కేంద్రంలో ఉచిత వెటర్నరీ ఫెర్టిలిటీ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సమయానుకూలంగా సీజన్ వారీగా టీకాలు వేయించేలా చొరవ తీసుకోవాలన్నారు. ముఖ్యంగా పశువులకు సంబంధించి వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి నివారించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఇటువంటి

గేదెలకు వైద్యం చేస్తున్న దృశ్యం

శిబిరాలు పశు పోషకుల ఆర్థికాభివృద్ధికి పూర్తిస్థాయిలో దోహదపడతా యన్నారు. రానున్న రోజుల్లో ఇటువంటి శిబిరాలు అన్ని గ్రామాల్లో విలా తగు చొరవ తీసుకుంటామన్నారు. పాడి రైతులు కృత్రిమ గర్భధారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.కార్యక్రమంలో పశు వైద్యులు డాక్టర్ సుష్మ, డాక్టర్ షబానా, పశు సహాయకులు, పాల్గొన్నారు.

పర్యాటక కేంద్రంగా కాటేపల్లి అభివృద్ధి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మండలంలోని సముద్ర తీరంలోని కాటేపల్లిని ప ర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని సర్వేపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వెల్లడించారు. బుధవా రం రాత్రి ఆయన మండపం పంచాయతీలోని కాటేపల్లి తీరంలో బహుళ ప్రయోజన కేంద్ర నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ కాటేపల్లి సముద్ర తీరంలో వెలసి ప్రసిద్ధి చెందిన శివాల యాన్ని పరిగణలోకి తీసుకొని ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రయత్నిస్తానని తెలిపారు. ఈ మేరకు మహాశివ రాత్రి, కార్తీక మాసం సందర్భంగా కాటేపల్లి ప్రాంతానికి వేలాదిగా భక్తులు వస్తుంటారని, ఈ నేపథ్యంలో కాటేపలి శివాలయం ప్రాంతాన్ని రూ.22 కోట్లతో టెంపుల్ టూరిజం స్పాట్ గా డెవలప్ చేసేందు కు ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. మత్స్యకారులకు జీవనోపాధిని కల్పించేందుకు బ హుళ ప్రయోజన కేంద్ర నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్నట్లు పేర్కొన్నారు. మత్స్యకారులకే కాకుండా తీర ప్రాంతాలలో నివాసముండే ప్రజలకు ఈ కేంద్రం ఎంతో ఉపయోగమన్నారు. ఈ బహుళ ప్రయోజ న కేంద్రంతో వాతావరణ సూచనలు తెలుసుకునే అవ కాశం ఉంటుందన్నారు. నెట్ వర్క్ పి.ఎఫ్.జెడ్ సమాచారం తెలుసుకోవచ్చని చెప్పారు. ముఖ్యంగా మత్స్యకారులకు శిక్షణ, నైపుణ్యాల పెంపు, సా మాజిక సమావేశాలు, వినోదం, తుపాన్ తదితర ప్రకృతి వైపరీత్యాల సమయంలో రెస్క్యూ కేంద్రం, ఆర్వో ప్లాం టు, పెద్ద లైట్లు, డ్రైయింగ్ ప్లాట్ ఫామ్ తదితర వసతు లు ఈ కేంద్రం ద్వారా అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. ఇకపోతే మత్స్యకారులకు జీ వనో పాధి కల్పించేందుకు రూ.67.70 లక్ష లతో సముద్రంలో పంజరం ద్వారా చేపల పెంపకం, లైఫ్ సేవింగ్ జాకెట్లు, సోలార్ లైట్లు, రోటో మోల్డ్ ఐస్ బాక్సులు, భద్రతా వస్తు సామగ్రి సమకూర్చడంతో పాటు సముద్రతీరం కోతకు గురికాకుండా మొక్కల పెంపకం చేపడుతారని తెలిపా రు. ఇలాంటివి దేశమంతా 100 సెంటర్లు, ఏపీలో 15 సెంటర్లు, జిల్లాలో 2 సెంటర్లు ఏర్పాటవుతుండగా అం దులో ఒకటి సర్వేపల్లి నియోజకవర్గం ప్రాంతానికి రావ డం సంతోషదా యకమని సోమిరెడ్డి పేర్కొన్నారు. అలా గే చేపలు ఎండబెట్టుకోవడంతో పాటు

శంకుస్థాపన కార్యక్రమంలో ఎంఎల్ఎ సోమిరెడ్డి

నిల్వ చేసుకునే సౌకర్యాలు కూడా కల్పించడం ఆనందదాయకమన్నారు. మొదట ఆయన రూ.10 లక్షలతో మండపంలో నిర్మించి న సిమెంట్ రోడ్డుకు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మత్స్య కారులు చంద్రమోహన్ రెడ్డిని గజమాలతో ఘనంగా స న్మానించారు. కార్యక్రమంలో బొమ్మి సురేంద్ర, కొణ తం రఘుబాబు, వరిగొండ చినబాబి రెడ్డి, సన్నారెడ్డి సు రేష్ రెడ్డి, మన్నెం జితేంద్ర గౌడ్, వీరబోయిన గంగాధర్, ఆవుల మునిరత్నం, తోటపల్లి రాంమోహన్ నా యుడు, అధికారులు, మత్స్యకారులు, టీడీపీ నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల

ప్రజాశక్తి కోవూరు

మండలానికి సంబంధించి పది పంచాయతీలకు గానూ 15వ ఆర్థిక సంఘం రెండవ ఫేస్ నిధులు 1.63,94,500 రూపాయలు నిధులు విడుదలైనట్లు ఎంపీడీఓ శ్రీహరిరెడ్డి తెలిపారు. ఈ మేరకు గురువారం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మండలానికి సంబంధించి 47 లక్షలు నిధులు విడుదల అయ్యాయన్నారు. ఈ మంజూరైన నిధులు 60 శాతం, మంచినీటికి, పారిశుధ్యానికి వాడుకోవాలని, మిగిలిన 40 శాతం రోడ్లు, సైడు కాలువలు, భవన నిర్మాణాలకు ఉపయోగించుకోవాలన్నారు.

నట్టల నివారణకు చికిత్స

ప్రజాశక్తి–కోవూరు: ఈ సేవ కేంద్రంలో గురువారం నిర్వహించిన శిబిరంలో 150 గొర్రెలకు నట్టల నివారణ చికిత్స అందించారు. 55 దూడలకు ఏలికపాముల మందులు అందించి వారికి తగు సూచనలు చేశారు. అదేవి సంబంధించి గర్భకోశ సంబంధిత వ్యాధులు నయం చేయడం, చూడు పరీక్షలు నిర్వహించడం మొత్తం 52 పశువులకు ఈ శిబిరంలో సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో చెర్లోపాలెం, మోడెగుంటు పశు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అక్రమణాలు తొలగించకుంటే చర్యలు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

పట్టణంలోని బాంబే రోడ్డు కు ఇరువైపులా తాత్కాలిక, శాశ్వత ఆక్రమ నిర్మాణాలు ఈనెల 9వ తేదీ లోపు తొలగించకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ కమిషనర్ డి బాలకృష్ణ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజల అసౌకర్యం తొలగించడానికి భద్రతా ప్రమాణాలు, ట్రాఫిక్ సమస్యలు, కాలువలలో పూడికలు తదితర పనుల నిమిత్తమై ఆక్రమణలను తొలగించక తప్పదన్నారు. ఈ విషయమై నగర పంచాయతీకి సహకరించాలని కోరారు.

దుత్తపాడులో మహిళపై దాడి

ప్రజాశక్తి-ముత్తుకూరు

మండలంలోని దుత్తపాడు గ్రామంలో గురువారం కొంతమంది మహిళలపై దాడి జరిగింది. పంట పొలాల్లో పనిచేస్తున్న నలుగురు మహిళలపై గుర్తుతెలియని అపరిచితుడు దాడి చేసి గాయపరిచారు. ఈ దాడిలో పి.లక్ష్మి తలపైన బలమైన గాయం తగిలింది. అపరిచితుడు కర్రతో దాడి చేశాడు. దాడికి పాల్పడిన ఆ వ్యక్తిని పట్టుకుని పోలీసులకు అప్పచెప్పినట్లు స్థానిక టిడిపి నాయకులు దండు శ్రీనివాసులు తెలియజేశారు

వైసిపి నాయకుడిపై చీటింగ్ కేసు

ప్రజాశక్తి -నెల్లూరు: వైసిపి నగర అధ్యక్షులు బొబ్బల శ్రీనివాస్ యాదవ్ మరో వివాదంలో చిక్కుకున్నారు. ఆయనపై తాజాగా చీటింగ్ కేసు నమోదైంది. నగరంలోని స్థానిక విఆర్సి సెంటర్లో కాకి ప్రతిమా గ్రేస్ సంబంధించి స్థలాన్ని అమ్మకానికి సంబంధించి వచ్చిన రూ.32 లక్షల బాధితులకు ఇవ్వకుండా అనేక ఇబ్బందులు పెడుతూ తనను మోసం చేస్తున్నారని బాధితు రాలు ఒకటవ నగర పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. స్థలం అమ్మడంలో బొబ్బల శ్రీనివాస్ యాదవ్, ఆయన సతీమణి శోభా సుభాషిణిలు మధ్యవర్తులుగా ఉన్నారన్నారు. హజరత్ అనే వ్యక్తి నుంచి 32 లక్షల రూపాయలు అడ్వాన్స్ తీసుకున్నారని, తనకు మాత్రం ఆ నగదు ఇవ్వకుండా మోసం చేశారని ఆ ఫిర్యాదుల పేర్కొన్నారు. హెచ్‌డిఎఫ్ బ్యాంకులో ఏడు లక్షలు చెక్కు వేసిన ఆ నగదు కూడా వారే డ్రా చేసుకున్నారని, తనను ఇబ్బందులు పెడుతుండడంతో పోలీసులను ఆశ్రయించామని కాకి ప్రతిమ గ్రేస్ ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై తమకు న్యాయం చేయాలని కోరారు.

ఆర్ఎస్ఆర్‌లో టీచర్స్ డే

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం కడనూతల గ్రామంలోని రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినంను పురస్కరించుకొని టీచర్స్ డేను ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి వి ఎన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఇఇఇ డిపార్ట్మెంట్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఆధ్వర్యంలో నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల హెచ్ అండ్ ఎస్, హెచ్ఒడి డాక్టర్ కె.లక్ష్మి కాలేజీ వెలుపల నుంచి గుడ్లూరు మండలం, ఆవులవారిపాలెం గ్రామంలోని ఎంపిపి స్కూల్లో సీనియర్ అధ్యాపకులుగా పనిచేస్తున్న షేక్ మీరావలిను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ గురుపూజోత్సవ ప్రధాన ఉద్దేశం, గురువులకు శిష్యులకు గల సంబంధాలు గూర్చి విద్యార్థినీ విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ కే రాజారెడ్డి, ఎఒ ఆర్వి రమణారెడ్డి, అన్ని విభాగాలు అధిపతులు, అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది తోపాటు ఎన్ఎస్ఎస్ సమన్వయ కర్త ఎ.కిరణ్‌కుమార్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

వైసిపిలో మధుకు కీలక పదవి

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండలంలోని చౌట భీమవరం గ్రామానికి చెందిన బొడ్డు మధు అను వ్యక్తిని వైసిపి కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు బూత్ కమిటీ విభాగ కమిటీ సభ్యులుగా అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా బొడ్డు.మధు విలేకరులతో మాట్లాడుతూ నెల్లూరు జిల్లా బూత్ కమిటీ విభాగ కమిటీ సభ్యునిగా ఎన్నిక అవ్వడానికి విశేష కృషి చేసిన మాజీ ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డికి, మండల వైసిపి నాయకులకు, ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

13న లోక్ అదాలత్

ప్రజాశక్తి-కావలి

సెప్టెంబరు 13న జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్ సేవలను వినియోగించుకోవాలని కక్షి దారులకు లోక్‌అదాలత్ సభ్యులు ఎం.మాలకొండా రెడ్డి తెలిపారు. కోర్టుకు రాని కేసులు పెండింగ్ కేసులు ఖర్చు కాలయాపన లేని, అప్పీల్ లేని అంతిమ తీర్పులను లోక్ అదాలత్‌లో ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. అలాగే కావలి న్యాయస్థానాల న్యాయమూర్తుల ఆధ్వర్యంలో సెప్టెంబరు 13న శనివారం కావలిలో జరిగే మెగా లోక్ అదాలత్‌లో కక్షిదారులకు సత్వర న్యాయం అందుతుందని తెలిపారు. లోక్‌అదాలత్‌లో నిరుపేదలకు ఎస్.సి, ఎస్.టిలకు ఉచిత న్యాయ సహాయం న్యాయ సలహాలు కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ మెగా జాతీయ లోక్ అదాలత్‌లో కొండాపురం, జలదంకి, కలిగిరి, కావలి, బోగోలు, మండలాల నుండి కక్షిదారులు సత్వర న్యాయం కోసం ఈ లోక్ అదాలత్ సేవలను వినియోగించుకొని ప్రశాంతంగా జీవించాలని తెలియజేశారు.

పిల్లల బాధ్యత తీసుకుంటా.. : ఎంఎల్ఎ కాకర్ల

ప్రజాశక్తి-ఉదయగిరి

చిన్న వయసులో అంగవైకల్యం కలిగి ఉన్న విద్యార్థుల ప్రత్యేక అవసరాలు తాను బాధ్యతగా తీసుకొని వారి అవసరాలు తీరుస్తానని ఉదయగిరి ఎంఎల్ఎ కాకర్ల సురేష్ పేర్కొన్నారు. వింజమూరు మండల కేంద్రంలోని జెడ్‌పి హైస్కూల్‌లో సమగ్ర శిక్ష సహిత విద్యా విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు ఉచిత ఉపకరణ నిర్ధారణ శిబిర కార్యక్రమం గురువారం విద్యాశాఖ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల సురేష్ మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గంలో 8 మండలాల్లో ప్రత్యేక అవసరాలు అవసరమైన విద్యార్థుల భవితకు తాను తోడుంటానని వారిని విద్యావంతులను చేసే బాధ్యతను తీసుకుంటానని అందుకు ప్రభుత్వం తరపున అందాల్సిన సహాయ సహకారాలు అందే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో 352 మందికి పైగా ప్రత్యేక అవసరాలు అవసరమైన విద్యార్థులు ఉన్నట్లు వారందరినీ ఈ వేదిక వద్దకు తీసుకురావడం వారికి నిర్ధారణ పరీక్షలు చేయించిన విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ మువ్వా రామలింగంకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ప్రతి మండల కేంద్రంలో విద్యా వనరుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే భవిత కేంద్రానికి వచ్చే విద్యార్థులకు వారి అటెండర్‌లకు ప్రభుత్వం ప్రతి ఏడాది ఆర్థిక సాయం పలు రకాలుగా అందించడం జరుగుతుందన్నారు. ప్రత్యేక అవసరాల విద్యార్థుల తల్లిదండ్రులు వారి విద్యపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి వారిని విద్యావంతులను చేస్తే వారు వారి జీవనాన్ని కొనసాగించేందుకు చదువు ఎంతగానో ఉపయోగపడుతుందని పిల్లలు తల్లిదండ్రులకు భారం

మాట్లాడుతున్న ఎంఎల్ఎ కాకర్ల సురేష్

కాకుండా ఉంటారని కాబట్టి ప్రతి ప్రత్యేక అవసరమైన విద్యార్థి తల్లిదండ్రులు శ్రద్ధగా ప్రభుత్వం అందించే సౌకర్యాలతో వారిని విద్యావంతులు చేయాలని కోరారు. వీరికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని భరోసా ఇస్తున్నానన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ కాకర్ల సురేష్ ప్రత్యేక అవసరాల విద్యార్థులకు ఇచ్చిన భరోసాతో వారి తల్లిదండ్రులు విద్యార్థులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా, మండల శాఖ అధికారులతో పాటుగా స్థానిక ప్రజాప్రతినిధులు కూటమి నాయకులు విద్యార్థులు తల్లిదండ్రులు ప్రత్యేక అవసరాల విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని చుంచులూరు ఎస్‌సి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దొంతు రత్నయ్య జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. పాఠశాలల అభివృద్ధికి విద్యార్థుల అభ్యున్నతికి వారు చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా అవార్డు రావడంపై వారికి మండల విద్యాశాఖ అధికారులు తిరుపతయ్య, ధనలక్ష్మి, మండలంలోని ఉపాధ్యాయులు, బంధుమిత్రులు, గ్రామస్తులు, విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

ఉత్తమ ఉపాధ్యాయినీ అవార్డుకు పి.మణి ఎంపిక

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మండలంలోని కరటంపాడు జెడ్‌పిహెచ్‌ఎస్ స్కూల్లో బయోలజీ ఉపాధ్యాయినిగా విధులు నిర్వహిస్తున్న పి.మణి ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డుకు ఎంపికయ్యారు. శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అవార్డు అందుకోనున్నారు. ఆమెను ఉపాధ్యాయ, ప్రజాసంఘాల నాయకులు, బంధువర్గం, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా సుబ్రహ్మణ్యం ఎంపిక

ప్రజాశక్తి-సంగం

సంగంలోని జిబికెఆర్ జెడ్‌పి హై స్కూల్‌లో పనిచేస్తూ ఉన్న తాళ్లపాలెం సుబ్రహ్మణ్యం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ప్రకటనలో తెలియజేశారు. శుక్రవారం నెల్లూరులోని కలెక్టర్ ఆఫీసులో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందిస్తున్నట్లు తెలియజేశారు. సుబ్రహ్మణ్యం ఒక గత 17 సంవత్సరాలకు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులుగా పనిచేస్తూ వినూత్న కార్యక్రమాలు పాఠశాలలో నిర్వహిస్తూ విద్యార్థులను పోటీ పరీక్షలు వైపు ఎన్ఎంఎంఎస్ వంటి జాతీయ స్కాలర్షిప్ పరీక్షలకు శిక్షణ ఇస్తూ అనేక మందికి స్కాలర్షిప్‌లు సాధించడంలో తోడ్పడ్డారు. వీరు ప్రస్తుతం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల సంగంలో పనిచేస్తూ ఉన్నారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకొన్నందుకు పలువురు అధికారులు ఉపాధ్యాయులు ఆయనకు శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు.

'శేషు' స్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-నెల్లూరు

బుజబుజనెల్లూరులోని శేషు స్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. నెల్లూరు డివిజన్ ఉప విద్యాశాఖాధికారి వెంకటేశ్వర నాయక్, 25వ డివిజన్ కార్పొరేటర్ బద్దెపూడి నరసింహగిరి, కరస్పాండెంట్ శేషు కలిసి ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి, మెమెంటోలతో, స్వీట్స్ బాక్సులతో ఘనంగా సత్కరించారు. నాయక్ మాట్లాడుతూ విద్యార్థులకు గురువే గొప్ప అని, గురువుని గౌరవించడం నేర్చుకోవాలన్నారు. గిరి మాట్లాడుతూ ఉపాధ్యాయులను సత్కరించడం తనకు ఆనందంగా ఉందని తెలిపారు. శేషు మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను పిల్లలందరూ ఆదర్శంగా తీసుకుని అంచెలంచెలుగా ఎదగాలని సెలవిచ్చారు. అనంతరం ఉపాధ్యాయులంతా కలిసి కరస్పాండెంట్ శేషును సన్మానించారు. గురుస్థానం తమకిచ్చినందుకు ఉపాధ్యాయులందరూ తమ కృతజ్ఞతలు

తెలియజేశారు. సాంస్కృతిక కార్యక్రమాలతో చిన్నారులు అందరినీ అలరించారు. కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేశారు.

హెడ్‌మాస్టర్ బలరామయ్యకు రాష్ట్రస్థాయి అవార్డు

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం ఎస్‌విపాలెం వాస్తవ్యులు అన్నంగి బలరామయ్యకు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయుని గా రాష్ట్రస్థాయి అవార్డు త్రేతాయుగ్ పౌండేషన్, న్యూఢిల్లీ వారు ప్రదానం చేశారు. వరికుంటపాడు మోడల్ స్కూల్, హెడ్ మాస్టర్‌గా అంకితభావంతో పని చేస్తూ విద్యార్థుల ప్రతిభను పెంపొందే విదంగా పనిచేస్తున్న బలరామయ్యను ఢిల్లీ వారు గుర్తించి అవార్డ్ ప్రకటించినందుకు పలువురు అభినందించారు. ఈ సందర్భంగా స్థానిక స్వచ్ఛంద సంస్థ డైరక్టర్ కట్టిపల్లి సింహాద్రి రావు మాట్లాడుతూ బలరామయ్య వృత్తిపై అంకితభావంతో పనిచేసే వ్యక్తి అని, అటువంటి వ్యక్తికి అవార్డు రావడం అభినందనీయమన్నారు. అవార్డు గ్రహిత బలరామయ్య మాట్లాడుతూ అవార్డ్ బాత్యతను పెంచిందన్నారు.

బిజ్జంపల్లి పాఠశాలలో గురుపూజోత్సవం

ప్రజాశక్తి - ఉదయగిరి

మండల పరిధిలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల బిజ్జంపల్లిలో గురు పూజోత్సవంను ప్రధానోపాధ్యాయులు జె.మాధవరావు అధ్యక్షతన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సర్వేపల్లి రాధాకృష్ణన్ పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్నత ఉపాధ్యాయులు సీనియర్ ఉపాధ్యాయులు అయిన భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు ఇ.సాయిబాబును ఎక్కువ కాలం నుండి పాఠశాలలో పనిచేస్తున్న జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు ఎం.రోషన్, షేక్.తాజ్‌ను ఘనంగా సన్మానించారు. వక్తలు తమతమ సందేశాలలో వీరిరువురికి శుభాకాంక్షలు తెలపగా గురువు, ఆచార్యుల మధ్య ఉన్న వ్యత్యాసంను ప్రధానోపాధ్యాయులు వివరించారు.

ఆధార్ చేస్తున్న సిబ్బంది

ప్రత్యేక ఆధార్ క్యాంపులు

ప్రజాశక్తి-అల్లూరు

అల్లూరు నగర పంచాయతీ పరిధిలోని 4 సచివాలయాలలో ఎస్‌టిల కోసం ప్రత్యేక ఆధార్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి వరప్రసాద్ మాట్లాడుతూ 17 మంది వయోజనులకు డొమిసిల్ సర్టిఫికెట్ ద్వారా ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ చేశారని ఇంకా 30మంది తీయాల్సి ఉందని వీరందరికీ ఎన్రోల్‌మెంట్ చేసి ఆధార్ ద్వారా వచ్చే రాయతీలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

సర్వీస్ రిజిష్టర్లు అందజేస్తున్న దృశ్యం

డిఎస్‌సి విజేతలకు అభినందనలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఉపాధ్యాయులకు తోడుగా ఉండి నిరంతరం సమస్యల పరిష్కారానికి నిరంతరం పనిచేస్తుందని అపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ అన్నారు. గురువారం ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం డివిజన్ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా మెగా డిఎస్‌సిలో ఎంపికైన విజేతలకు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి పట్నం అనిల్‌కుమార్ మాట్లాడుతూ జాతీయ భావాలు కలిగి క్రమశిక్షణ కలిగిన ఉపాధ్యాయులతో వర్ధిల్లుతున్న అపస్ నూతన ఉపాధ్యాయులకు తోడుగా ఉంటుందని సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. నూతన ఉపాధ్యాయులు అపస్‌ను కొనియాడుతూ యూనియన్‌పై బాధ్యత కలిగి ఉంటామని తెలియజేశారు. కార్యక్రమంలో సర్వీస్‌లో కొనసాగబోతున్న ఉపాధ్యాయులకు సర్వీసు రిజిస్టర్ (ఎస్ఆర్) బ్యాగు బహూకరించారు. కార్యక్రమంలో డిఎస్‌సి విజేతలు జిల్లా బాధ్యులు రాఘవరెడ్డి, వెంకటరమణారెడ్డి, రాఘవరెడ్డి, డివిజన్ కార్యదర్శి ఎం.పెంచల రెడ్డి, మండల అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్.ఉమామహేశ్వరరావు, కె.వెంకటేశ్వర్లు, కె.నరసింహారెడ్డి, ఎస్.మాధవరెడ్డి, వెంకయ్య, సురేష్‌బాబు, వెంకటేశ్వర్లు, శేషయ్య, వెంకురెడ్డి, తిరుమలరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పేదలందరికీ భూ పంపిణీ చేయాలి

ప్రజాశక్తి-దుత్తలూరు

అర్హులైన పేదలందరికీ భూ పంపిణీ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం దుత్తలూరు మండల కేంద్రంలో ఎపి వ్యవసాయ కార్మిక సంఘం నాల్గవ మండల మహాసభ మండల అధ్యక్షులు నేలటూరు సింహాద్రి అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య, కౌలు రైతుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంటా లక్ష్మీపతి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో 300 ఎకరాలు ప్రభుత్వ భూములు ఉన్నాయని ఈ భూములు మండలంలోని పెత్తందారులు ఆక్రమించుకుంటున్నారన్నారు. అర్హులైన పేదలు సొంత భూమికి నోచుకోని పేదలు మండలంలో వందల మంది ఉన్నారని వారి

మాట్లాడుతున్న మంగళ పుల్లయ్య

గుర్తించి పంచాలన్నారు. మండలంలో చింతలగుంట గ్రామంలో 400 ఎకరాల భూమి వాస్తవ హక్కు నారులకు చందకుండా గ్రామంలోని పెత్తందారులు ఆక్రమించుకుంటున్నారని అలాగే నందిపాడు గ్రామంలో ఉన్న మ్యాతపారంబోకు భూమి 150 ఎకరాలు ఉన్నదని ఆ భూమిని కూడా గ్రామంలో ఉన్న పేదలందరికీ పంచాలని అలాగే నందిపాడు సెంటర్‌కు కొద్ది దూరంలో జాతీయ రహదారికి ఆనుకొని భూమి ఉందని ఆ భూమిని కూడా గ్రామంలోని ఇళ్ల స్థలాలు లేని పేదలందరికీ ఇళ్ల స్థలాలకు ఇవ్వాలన్నారు. అదేవిధంగా మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు సక్రమంగా జరగడంలేదని కొన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పనులు అసలు ప్రారంభించలేదని పనులు జరిగిన గ్రామంలో నెలల తరబడి కూలీలు బకాయిలు ఉన్నాయని వెంటనే పనులు కల్పించని కూలీల బకాయిలను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల నూతన కమిటీని 13 మందితో నూతన కమిటీ ఎన్నికైంది. అధ్యక్షులుగా పోలిచర్ల మార్క్, కార్యదర్శిగా గుజ్జుల మల్లికార్జున్, సహాయ కార్యదర్శిగా ఎం.లీల, ఉపాధ్యక్షులుగా నల్లబోతుల సుప్రజ, ట్రెజరర్‌గా ప్రసన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

పొగాకు నారుమళ్లు పరిశీలన

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని డిసిపల్లిలో ఎఫ్‌సివి పొగాకు నారుమళ్ళను పొగాకు బోర్డు అక్షన్ సూపరింటెండెంట్ జి.రాజశేఖర్ గురువారం పరిశీలించి రైతులకు సూచనలు సలహాలిచ్చారు. 2025-26 పంట కాలానికి సంబంధించి ఎఫ్.సి.వి. పొగాకు నారుమడి వేసే రైతులు తప్పనిసరిగా పొగాకు బోర్డులో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. పొగాకు బోర్డు చట్టం 1975 సెక్షన్ 10-ఎ (1) ప్రకారం వాణిజ్య సరళిలో పొగాకు నారుమడి వేసే రైతులు పొగాకు బోర్డు అనుమతి లేకుండా నారుమడి సాగుచేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. నారుమడి పెంచే రైతులు గరిష్ఠంగా రెండు హెక్టార్లవరకు రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చని, నారుమడి అవరణలో పొగాకు నారుకు సంబంధించి రైతుపేరు, విస్తీర్ణం, రకంకు సంబంధించి ఫ్లెక్సీబోర్డు పెట్టాలని, పొగాకు నారును పొగాకు లైసెన్సు ఉన్న రైతులకు మాత్రమే అమ్మాలని, ప్రతి నారుమడికి సంబంధించిన రైతులకు పొగాకు బోర్డులో రసీదు పుస్తకం ఇవ్వబడుతుందని, వారి వద్ద నారు కొన్న రైతులకు తప్పని సరిగా రసీదు ఇవ్వాలన్నారు. ఆ రసీదును పొగాకు బోర్డు ముక్య ఫారం (ఫారం -2)తో పాటు జతపరిచి పొగాకు బోర్డులో అందచేయాలని తెలియజేశారు. నారుమడి తనిఖీ చేయటానికి సెంట్రల్ విజిలెన్స్ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని వారు ప్రతి నారుమడి తనిఖీ చేస్తారని తెలియచేశారు. రిజిస్ట్రేషన్ లేని నారుమడి నుండి ఏ రైతు నారు కొనుగోలు చెయ్యకూడదన్నారు. రిజిస్ట్రేషన్ చేసిన

పొగాకు పంటను పరిశీలిస్తున్న అధికారులు

నారుమడులను పొగాకు బోర్డు, ఎన్ఆర్‌సిఎ, సిటిఆర్ఐ సాంకేతిక బృందం నిత్యం పర్యవేక్షించి, ఉత్తమ యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించి మేలైన, ఆరోగ్యవంతమైన నారును పెంచేందుకు రైతులకు సహాయ, సహకారాలు అందిస్తారు. ఇప్పటికీ రిజిస్ట్రేషన్ చేసుకోని నారుమడి రైతులు పొగాకు బోర్డులో రిజిస్ట్రేషన్ తప్పకుండా చేయించుకోవాలని కోరారు. ఆయనవెంట బోర్డు సిబ్బంది ఉన్నారు.

6న గిరిజనులకు ప్రత్యేక రెవెన్యూ సదస్సు

ప్రజాశక్తి - ఉదయగిరి

సెప్టెంబర్ 6న ఎస్‌టి గిరిజనులకు ప్రత్యేక రెవెన్యూ విద్యార్థుల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ ఎల్.రామ్మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ ఈనెల 6వ తేదీన ఆత్మకూరు ఆర్‌డిఒ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు సంబంధిత శాఖ మంత్రి సమక్షంలో గిరిజనులకు సంబంధించి సమస్యలపై ప్రత్యేక రెవెన్యూ సదసును నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఏవైనా సమస్యలు అవసరాలుంటే తప్పనిసరిగా మండల గిరిజనులు ఈ విజ్ఞప్తుల దినోత్సవంను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



చికిత్స పొందుతున్న బాధితుడు

వ్యక్తిపై దాడి

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండలంలోని పెద్ద అబ్బీపురం గ్రామంలో ఇమ్మడిశెట్టి బాలయ్య అనే వ్యక్తి రాత్రి ఆరు బయట కూర్చున్న సమయంలో ఇమ్మడిశెట్టి చిన్నవెంగయ్యను వ్యక్తి కర్రతో దాడి చేసిన ఘటన గురువారం చోటుచేసుకుంది. తీవ్ర గాయాలు కావడంతో, ఆత్మకూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పత్రిక ముఖంగా తెలియజేశారు. అదేవిధంగా ఇమ్మడిశెట్టి చిన్న వెంగయ్య మాట్లాడుతూ తనకు బాలయ్యకు మధ్య వివాదాలు ఉన్నాయని, ఆస్తిలో తనకు ఏమాత్రం కేటాయించలేదని అడిగినందుకు తనను కొట్టాడని అతను తెలియజేశారు. పోలీసు వారిని ఇదే విషయంపై ఎఎస్ఐ భాస్కర్ రెడ్డిని ఫోన్ లైన్‌లో సంప్రదించగా.. వారు ఇరువురి మధ్య గతంలో గొడవలు ఉన్నాయని, అందువల్ల మనసులో పెట్టుకొని, కొట్లాటకు దిగడం జరిగిందని, ఇద్దరు స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేశామని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

గేటు తాళాలు పగులగొట్టి ఉన్న దృశ్యం

ఆలయంలో చోరీ

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

అనుమసముద్రంలోని అరుంధతీయ వాడలో వెలిసియున్న శ్రీ మాతమ్మ గుడిలో చోరీ జరిగిన ఘటన చోటుచేసుకుంది. అనంతరం ఆలయ పూజారి నాగార్జున మాట్లాడుతూ ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు గేటుకున్న తాళాలను పగలగొట్టి, గుడి లోపలి హుండీని, అమ్మవార్ల రెండు మంగళసూత్రాలని, ఇనుపరాడ్డుతో, అక్కడే అందుబాటులో ఉన్న పశువుల కొట్టంలోని గడ్డపారతో, గేటుకు ఉన్న తాళాలను పగలగొట్టి, వస్తువులను అపహరించడం జరిగిందని పత్రికాముఖంగా తెలియజేశారు. ఇదే విషయమై ఎఎస్ఐ భాస్కర్ రెడ్డిని సంప్రదించగా.. ఆ గుడికి సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోమని గతంలో తాము నోటీసులు జారీ చేయడం కూడా జరిగిందని, గతంలో కూడా ఈ గుడిలో దొంగతనం జరిగిందని, ఇకమీదట ఇలా జరగకుండా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలియజేశారు.

విద్యార్థులకు దంత వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-కావలి

కలయిక విజ్ఞానకేంద్రం ఆధ్వర్యంలో మున్సిపల్ మోడల్ స్కూల్ రామమూర్తిపేట, పాఠశాల విద్యార్థులకు గురువారం ఉచిత దంతవైద్య పరీక్షలు నిర్వహించారు. కలయిక విజ్ఞానకేంద్రం ఆధ్వర్యంలో రామమూర్తి పేటలోని సాయిబాబా మందిరం వద్ద ఉన్న మున్సిపల్ మోడల్ స్కూల్‌లో దంతవైద్య నిపుణులు, డాక్టర్ కొండ్రెడ్డి రాధికారెడ్డితో పాఠశాల విద్యార్థులకు దంత పరీక్షలను నిర్వహించారు. ఉదయం 9గంటలకు విద్యార్థులను పాఠశాల ఆవరణంలో కలయిక విజ్ఞానకేంద్రం, బాధ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా విజ్ఞానకేంద్రం కన్వీనర్ జి.లావణ్య, జి.రాంప్రసాద్ మాట్లాడుతూ ఈ పాఠశాలను ప్రభుత్వ పథకమైన పి-4 కింద దత్తత తీసుకోవడం జరిగిందని తెలిపారు. దానిలో భాగంగా ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తూ పాఠశాల విద్యార్థులకు 'దంత పరీక్షలను' నిర్వహించినట్లు కార్యక్రమానికి అధ్యక్షత వహించిన నక్కా సాయిరాం ప్రసాద్ తెలిపారు. కావలి క్రిస్టియన్ పేటలోని కొండారెడ్డి దంత వైద్యశాల నిర్వాహకురాలు డాక్టర్ కొండ్రెడ్డి రాధికారెడ్డి దంత పరీక్షలు చేయడానికి తమ సేవలు వినియోగించడానికి సిద్ధపడినందుకు విజ్ఞానకేంద్రం సలహాదారు సి.శారద, డాక్టర్ రాధికారెడ్డికి అభినందనలు తెలిపారు. వృత్తి వైద్యం, ప్రవృత్తి సేవా కార్యక్రమాలుగా ఉన్న ఎవరైనా ప్రత్యేక గుర్తింపు పొందుతారని చెబుతూ, పాఠశాల ప్రధానోపాధ్యాయుని బి.సాయికుమారి పేర్కొంటూ కలయిక విజ్ఞానకేంద్రం తమ పాఠశాలను పి-4 పథకం కింద దత్తత తీసుకుని పాఠశాల కోసం ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టడంలో భాగంగా విద్యార్థులకు దంతపరీక్షలు చేయించడం ద్వారా పిల్లలకు ఆరోగ్యాన్ని కాపాడుకునే సూచనలు చేయడం తమకెంతో సంతోషాన్ని కలిగిస్తోంద న్నారు. అవసరాన్ని బట్టి క్రిస్టియన్‌పేటలో ఉన్న తమ ఆస్పత్రికి వస్తే, ఉచితంగా వైద్యం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జి.లావణ్య, రాంప్రసాద్, సి.శారద, ఎం.పార్వతీశంకర్, కె.కవిత, ఎం.రజనీకాంత్, బి.హరనరపరెడ్డి, నక్కా సాయిరాం ప్రసాద్, ఉమాశర్మ తదితర కలయిక విజ్ఞాన కేంద్రం మిత్రబృందం, జి.మేరీ మంజుల, ఎస్. సాయికుమారి, దొరసానమ్మ, కె.రాజ్యలక్ష్మి తదితర ఈ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దంత వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

స్త్రీ నిధి రుణాలపై అవగాహన

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

ఎఎస్‌పేట -1 సచివాలయ పరిధిలో పొదుపు మహిళలకు స్త్రీ నిధి రుణాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీ నిధి ఎజిఎం పి.కామాక్షయ్య పొదుపు మహిళలతో మాట్లాడుతూ ఎఎస్‌పేట-1,2కు సంబంధించిన ఒక్కొక్క గ్రూపునకు సంబంధించి తీసుకున్న రుణాలు ఎంత, అవి సకాలంలో చెల్లిస్తున్నారో.. లేదో.. తెలుసుకున్నారు. ఈ స్త్రీ నిధ రుణాలను ఇప్పటివరకు బ్యాంకుల్లో కడుతూ ఉన్నారని, ఇకమీదట అలా కట్టడం అవసరం లేదని, కొత్తగా స్త్రీ నిధి సంబంధించి కొత్తగా యాప్‌ను మొబైల్స్‌లో అప్లోడ్ చేయడం జరుగుతుందని, ఆ యాప్‌లో మీకున్న ఫోన్పే ద్వారా మీరు తీసుకున్న రుణాలను చెల్లించవచ్చని తెలిపారు. అదేవిధంగా ఎంక్వైరీ ఆఫీసర్ అయిన తిరుపతి జిల్లా ఎజిఎం వి.హేమంత్ మాట్లాడుతూ సుమారు ఎఎస్‌పేట-1, ఎఎస్‌పేట -2 సంఘ బంధాలకు కలిపి సుమారు రూ.2కోట్ల స్త్రీనిధి ద్వారా రుణాలను మంజూరు చేశామని, అవి అన్నీ సకాలంలో చెల్లిస్తున్నారని తెలియజేశారు. కార్యక్రమంలో ఎపిఎం సతీష్ కుమార్, సిసి వరకుమారి, విఒఎలు హబీబా, సంపూర్ణ, పొదుపు గ్రూపుల సభ్యులు, సంఘ బంధాల అధ్యక్షులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అధికారులు

6న ఉచిత కౌన్సెలింగ్ క్లాసు

ప్రజాశక్తి-కావలి

ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలలో 50 నగరాలు, పట్టణాలలో 18వేల కుటుంబాలను ప్రభావితం చేసిన (బాల మిత్ర) వాసిరెడ్డి అమర్‌నాథ్‌తో 6వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు కావలి పాతూరు శ్రీ చైతన్య జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో పాతూరు శివాలయం సమీపంలోని ది హ్యాండ్లూమ్ క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ కళ్యాణ మండపంలో " ఉచిత కౌన్సిలింగ్ క్లాసు జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ టి.వి. లుకోధర్ ప్రకటనలో తెలిపారు. కనుక ఆసక్తి గల విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమాన్ని హాజరు అయి, ఆరుదైన ఈ క్లాసును ఆస్వాదించగలరని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని అయన ప్రకటనలో పిలుపునిచ్చారు.

అంగన్‌వాడీ పోస్టులకు ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి-వింజమూరు

వింజమూరు మండల ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని 11 అంగన్‌వాడీ కార్యకర్తలకు 12 అంగన్‌వాడీ హెల్పర్ల పోస్టులకు ఆగస్టులో దరఖాస్తు చేసుకున్న వారికి సెప్టెంబర్ 6వ తేదీ నుండి 8వ తేదీ వరకు దరఖాస్తు చేసుకున్న వారికి ఇంటర్వ్యూలు జరుగుతాయని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ సిహెచ్ పద్మజ కుమారి తెలిపారు. ఈ ఇంటర్వ్యూల కోసం కాల్ లెటర్స్ జారీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కింది డివిజన్ వారీగా ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని తెలిపారు. కావలి డివిజన్ పరిధిలోని వింజమూరు, కలిగిరి, జలదంకి మండలాల అంగన్‌వాడీ కార్యకర్తలు సహాయకులకు 10వ తేదీ ఉదయం 9 గంటలకు కావలి రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు జరుగుతాయని తెలిపారు. అలాగే కందుకూరి డివిజన్‌లోని కొండాపురం మండలం పరిధిలోని అంగన్‌వాడీ పోస్టులకు 11వ తేదీ ఉదయం 9 గంటలకు కందుకూరు కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తారని తెలిపారు. కావున పైపోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులందరూ ఒరిజినల్ సర్టిఫికెట్ తోటి సకాలంలో హాజరు కావాలని తెలియజేశారు.

ప్రజాశక్తి-కావలి : కావలి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని 4 అంగన్‌వాడీ వర్కర్ పోస్టులకు, 28 అంగన్‌వాడీ హెల్పర్ పోస్టులకు ఆగస్టు 5 నుండి 28వ తేదీవరకు దరఖాస్తులు కోరి, ఉన్నామని, అర్హతలు కలిగి, దరఖాస్తు చేసుకున్నవారికి, 4వ తేదీ నుండి 8వ తేదీ వరకు వారికి ఇంటర్వ్యూల కోసం కాల్ లెటర్స్ అందజేస్తామని కావలి ఐసిడిఎస్ సి.డి.పి.ఒ. సౌజన్య తెలిపారు. కావలి ప్రాజెక్ట్ పరిధిలో 10వ తేదీన ఉదయం 9 గంటలకు కావలి ఆర్.డి.ఒ. కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకున్న వారు ఇంటర్వ్యూలకు వచ్చేటప్పుడు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు వాటితో పాటు ఒక సెట్ జెరాక్స్ కాపీలు తమవెంట తెచ్చుకోవాలని సిడిపిఒ కోరారు.

గంధ మహోత్సవం ప్రారంభం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు పట్టణంలోని తూర్పువీధిలో వెలిసి ఉన్న మహిమానితమైన ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశ్రీశ్రీ హజరత్ అన్సర్ షావలి బాబా దర్గా గంధ మహోత్సవం గురువారం తెల్లవారుజాము నుండి ప్రారంభమైంది. సొందల్ మాలి కార్యక్రమంతో ప్రారంభమైన ఈ గంధ మహోత్సవం మూడు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు దర్గా పూజారి హఫీజ్ ఖాదరి తెలిపారు. సందర్భంగా స్వామివారి సమాధికి గంధంను లేపనంగా పూసి అనంతరం సమాధిపై వస్త్రాన్ని, పూల్ చద్దర్‌ను అలంకరించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మొదటి రోజు దర్గా వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించి తెల్లవారుజామున గంధ మహోత్సవ కార్యక్రమం నిర్వహిస్తామని వారు తెలిపారు. గురువారం మధ్యాహ్నం దర్గా వద్ద నిర్వహించిన భారీ అన్నదాన కార్యక్రమానికి పట్టణంతో పాటు సమీపంలోని గ్రామస్తులు, భక్తులు భారీగా పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు, స్థానిక భక్తులు పాల్గొన్నారు.

గుంతలమయంగా రోడ్డు..

- ప్రమాదపుటంచున వాహనదారుల ప్రయాణం
- ఆర్ అండ్ బి అధికారులకు పట్టని పర్యవేక్షణ

ప్రజాశక్తి-సీతారాంపురం

మండల పరిధిలోని నాంచారంపల్లె, గ్రామం నుండి సింగారెడ్డి పల్లె, సంఘసానిపల్లి, సీతారాంపురం వెళ్లే మార్గం ఆర్ అండ్ బి రోడ్డు గుంతల మయంగా మారింది. ఆర్ అండ్ బి అధికారులు కనీసం ఈ గ్రామాల వైపు కన్నెత్తి చూడకపోవడం నిర్లక్ష్యానికి పరాకాష్ట అని పలు గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తాము ప్రమాదానికి గురై మరణించేంత వరకు ఈ రోడ్డు మార్గాన్ని పునర్నించరా.. అని ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షం కారణంగా మరీ విపరీతంగా రోడ్డుపై నీరు చేరడం గుంతల మార్గంలో నడవడం చాలా ఇబ్బందికరంగా ఉందని వాళ్లు వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వీడి తనుకు గుంతల పూడికను వెంటనే పరిష్కరించి న్యాయం చేయవలసిందిగా కోరుతున్నారు. అలా చేయని పక్షంలో పైస్థాయి అధికారులను మూడు గ్రామాల ప్రజలు వెళ్లి తమ అర్జీ రూపంలో తెలియజేస్తామన్నారు.

గుంతలమయంగా ఉన్న రోడ్డు

పేదల ఇళ్లనూ వైసిపి వదల్లేదు..

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : పేదల ఇళ్లను వైసిపి రాబందులు వదలలేదని ,టెండర్ ప్రక్రియ లేకుండానే రూ.6250 కోట్ల విలువైన ఇళ్ల నిర్మాణ కాంట్రాక్టుల అప్పగించారని సర్వేపల్లి ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విమర్శించారు. గురువారం టిడిపి కార్యాల యంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కూటమి పాలనలోనూ అక్రమాలు ఆగడం లేదన్నారు. జేఎన్ఆర్, రాకెట్రీ ఇన్ ఫ్రా అండ్ లాజిస్టిక్స్ తదితర కంపెనీలకు దోచిపెడుతు న్నారన్నారు. విజిలెన్స్ విచారణ జరుగుతున్నా ఆగని బిల్లుల చెల్లింపులు ఆగడం లేదన్నారు. సెలవు దినాల్లోనూ రోజుకు రూ.60 లక్షలు బిల్లులు చెల్లిస్తూ జేఎన్ఆర్ పై హౌసింగ్ అధికారులు అభిమానం చాటుకుంటున్నారని విమర్శించారు. యథేచ్ఛగా బిల్లుల చెల్లింపు జరుగుతుంటే హౌసింగ్ ఎండి ఏమి చేస్తున్నట్లు..వైసీపీ పాలనలో జేఎండిగా వెలగబెట్టిన అధికారే ఇప్పుడు ఎండిగా ఉన్నారన్నారు. అక్రమాలకు పాల్పడి రెడ్ హ్యాండెడ్ గా బుక్ అయిన డిఇలకు, ఈఈ, పీడీలుగా, పీడీలకు సీఈలుగా ఉద్యోగోన్నతులు పొందుతున్నారు. పేదలు పదికాలాల పాటు ఉండాల్సిన ఇళ్ల నిర్మాణంలో అవినీతిని సహించే ప్రసక్తే లేదన్నారు. సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు ప్రజల సొత్తు రికవరీ చేయాలని సిఎం చంద్రబాబు నాయుడును కోరుతున్నామన్నారు. గతంలో ఒక్కో యూనిట్ కు కేంద్ర ప్రభుత్వం రూ.1.80 లక్షలు ఇస్తోందని, 2018లోనే చంద్రబాబు నాయుడు ఆ మొత్తాన్ని దళితులు, గిరిజనులకు రూ.2.30 లక్షలకు పెంచారన్నారు. 2019లో జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక అదనపు మొత్తాన్ని రద్దు చేసి కేవలం కేంద్ర నిదులు రూ.1.80 లక్షలకే పథకాన్ని పరిమితం చేశారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 3,47,254 ఇళ్లను రూ.6250 కోట్లతో కాంట్రాక్టర్ల చేత కట్టించాలని వైసీపీ ప్రభుత్వం అప్పట్లో నిర్ణయించిందన్నారు. గంపగుత్తగా 3 లక్షల 47 వేల 254 ఇళ్ల నిర్మాణ కాంట్రాక్టును వైసీపీ బినామీలైన 1042 మంది కాంట్రాక్టర్లకు సమర్పించారన్నారు. బోయిళ్ల జనార్దన్ రెడ్డికి చెందిన జేఎన్ఆర్ కనస్ట్రక్షన్స్ కు ఎలాంటి అగ్రిమెంట్ లేకుండా రూ.1318 కోట్ల విలువైన 73255 ఇళ్ల నిర్మాణ కాంట్రాక్టును వివిధ జిల్లాల్లో అప్పగించారన్నారు. వైసీపీ మాజీ ఎమ్మెల్యేకు చెందిన రాక్రీట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ లాజిస్టిక్స్ కంపెనీకి రూ.907 కోట్ల విలువైన 50,309 ఇళ్ల నిర్మాణ బాధ్యతలను ఇచ్చారన్నారు. కేవలం ఈ రెండు కంపెనీలకే రూ.2,225 కోట్ల విలువైన కాంట్రాక్టును ఎలాంటి టెండర్, అగ్రిమెంటు లేకుండానే అప్పనంగా ఇచ్చేశారన్నారు.

ఎల్ఆర్ఎస్ స్కీం ద్వారా అక్రమ లేఅవుట్ల చట్టబద్ధం.

ప్రజాశక్తి-ముత్తుకూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎల్ ఆర్ ఎస్ స్కీం ద్వారా అక్రమ లేఅవుట్లను చట్టబద్ధం చేసుకునే అవకాశం ఉందని తహశీల్దార్ స్వప్న గురువారం ప్రకటనలో తెలిపారు. 2025 సంవత్సరం జూన్ 30 తేదీ లోపు ఏర్పాటు చేసుకున్న అక్రమ లే అవుట్లను ఈ ఏడాది అక్టోబర్ 24 తేదీ లోపు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు పంపుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించినట్లు తెలిపారు. లేఅవుట్లకు సంబంధించిన యాజమాన్య హక్కు పత్రాల తోపాటు ప్లాను రికార్డులు జత పరచాలని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు మండల కేంద్రమైన తహశీల్దార్ కార్యాలయం తో పాటు నెల్లూరు నగరంలోని నెల్లూరు అర్బన్ డెవల ప్మెంట్ అథారిటీ కార్యాలయాన్ని సంప్రదించాలని

ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మండలంలోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో గురువారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సౌత్‌ఆములూరు మోడల్ ప్రాథమికోన్నత పాఠశాలలో డా క్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ 137వ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన కా ర్యక్రమంలో ప్రధానోపా ధ్యాయులు ఎస్. వరప్రసాద్ మా ట్లాడుతూ విద్యార్థులందరూ పాఠశాల స్థాయి నుంచే క్రమశిక్షణ, మంచి నడవడికతో ఎదగాలని సూచించారు. పాఠశాల ఉపాధ్యాయులు షేక్. అహ్మద్ బాషా మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ దేశంలోని ఉ పాధ్యాయులం దరికీ ఆదర్శమని, పాఠశాలలో దేశ నా యకుల జయంతి కార్యక్రమాలను పాఠశాలలో జరపడం వారి జీవిత విషయాలను విద్యార్థులకు తెలియ జేయడం ద్వారా విద్యార్థులలో క్రమశిక్షణ, దేశభక్తి, పెం పొందడం తోపాటు సమాజానికి మంచి పౌరులను అం దించడమే తమ ముఖ్య ఉద్దేశమని తెలియజేశారు. అ నంతరం పాఠశాల విద్యార్థులు, పాఠశాల యా జమాన్యం కమిటీ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ వేషధారణతో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కా ర్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు కె. వసంత లక్ష్మి, కె.హెప్సీ విద్యుల్లత, కె. సునీత, పాఠశాల వైస్.చైర్మన్ వి. గిరిజకు మారి, విద్యార్థులు పాల్గొన్నారు.

టిపి గూడూరులో



లింగసముద్రంలో

లింగసముద్రం : లింగ సముద్రంలోని ప్రాథమిక పాఠ శాలలో,వెంగళాపురం ఎంపీపీఎస్ స్కూల్లో గురువారం ముందస్తుగా ఉపాధ్యాయ దినో త్సవం వేడుకలు నిర్వహించారు. మండల పరిషత్ అభివద్ధి అధికారి కట్టా శ్రీనివాసులు,మండల విద్యాశాఖ అధికారి కనపర్తి మాల్యాద్రి మండల విద్యాశాఖ అధికారి-2 శివకుమార్ కాంప్లెక్స్ చైర్మన్ ఉమ్మడిశెట్టి మాధవరావు మరియు విద్యాకమిటీ చైర్మెన్ రామాం జనేయులు పాల్గొన్నారు. విద్యార్థులకు సత్ప్రవర్తన గురించి అలాగే సర్వేపల్లి రాధాకష్ణ జన్మదినమే ఉపాధ్యాయ దినోత్సవం అని విద్యార్థులకు తెలిపారు. ఉపాధ్యాయ దినోత్సవ ఆవశ్యకత గురించి వివరి ంచడం జరిగింది.ఎంపీడీవో శ్రీనివా సు లు, మండల విద్యాశాఖ అధికారి మాల్యాద్రి ,మండల విద్యాశాఖ అధికారి శివకుమార్ లను దశ్శాలువాతో సత్కరించ్ డం జరిగింది. ప్రధా నోపాధ్యా యులు ఉపాధ్యాయులు ఉన్నారు.

ఉలవపాడు :ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండల విద్యాశాఖ ఉపా ధ్యాయ సంఘాల సమాఖ్య సంయుక్త ఆధ్వర్యంలో గురువారం మండల విద్యా వనరుల కేంద్రం వద్ద ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహిం చారు. మండల విద్యాశాఖ అధికారి పి వీ.వీ రత్నం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాటా ్డారు. అనంతర మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యా యులుగా ఎన్నికైన జి రాంబాబు పివి రత్నకుమారి డి వెంకటేశ్వర్లు బి కోటేశ్వరరావు అరుణ కుమారి లను ఘనంగా సన్మానించారు మండల విద్యాశాఖ అధికారి పివి రమణయ్య అన్ని ఉపాధ్యాయులు ఉన్నారు.

పన్నుల వసూళ్లు వేగవంతం



మాట్లాడుతున్న అధికారులు

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్

నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో తాగునీటి కుళాయి కనెక్షన్లను క్రమబద్ధీకరించి పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని కార్పొరేషన్ టి.పి.ఆర్.ఓ వాసు బాబు వార్డు సచివాలయ కార్యదర్శులను ఆదేశించారు. కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో ఇంజనీరింగ్ విభాగం, హౌసింగ్ ,వార్డు సచివాలయ అమెనిటీస్ కార్యదర్శులతో వారాంతపు సమీక్ష నిర్వహించారు. నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని గృహాలకు తాగునీటి కనెక్షన్ ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పన్ను పరిధిలోకి రాకుండా అక్రమంగా వాడుతున్న కుళాయిలను గుర్తించి పన్నులు నమోదు చేయాలని సూచించారు. సచివాలయాల పరిధిలో అనధికార కుళాయి కనెక్షన్లను గుర్తించి వాటిని క్రమబద్ధీకరించడంలో అమెనిటీస్ కార్యదర్శులు బాధ్యత వహించాలన్నారు. సర్వేల ద్వారా గుర్తించిన అనధికార కనెక్షన్ల యజమానులకు నోటీసులు జారీ చేసి, వాటిని క్రమబద్ధీకరించి, పన్ను పరిధిలోకి తీసుకువచ్చి, పన్నుల వసూళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఇంజనీరింగ్ ,ఉద్యాన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నరసింహారావు, డి.ఈ.ఈ.లు ప్రసాద్, ముజాహిద్దీన్, శ్రీనివాస్ రెడ్డి అసిస్టెంట్ ఇంజనీర్లు, వార్డు సచివాలయ అమెనిటీస్ కార్యదర్శులు, ఫిట్టర్లు పాల్గొన్నారు.

నేతల పర్యటనకు అనుమతి

ప్రజాశక్తి- ఉలవపాడు

కరేడులో భూసేకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమానికి కూటమి ప్రభుత్వం ఆంక్షలు విధిస్తోంది. రైతులు,మహిళలపై అక్రమ కేసులు పెడుతూ ఉద్యమానికి అండగా నిలుస్తున్న వారిని రాకుండా పోలీసులు 30 యాక్ట్ ఉందంటూ గ్రామంలోకి ఎవరినీ రాకుండా అడ్డుకుంటున్నారు. ఈ నేపథ్యంలో దీనిపై రైతులు హైకోర్టును ఆశ్రయించారు. దీంతో రాష్ట్ర హైకోర్టు గ్రామంలోకి రాకపోకలను అను మతించాలని సూచించింది. దీంతో కరేడు రైతులు ఇండో సోలార్ ప్రాజెక్టు సేకరిస్తున్న భూసేకరణ వ్యతిరేక ఉద్యమానికి పలువురు నాయకులు అండగా ఉంటామని ముందుకు వస్తు న్నారు. దీంతో ఈనెల 8వ తేదీ మాజీ ఐఏఎస్ అధికారి విజయకుమార్ , 14వ తేదీ బీసీవై పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్ కరేడులోపర్యటిం చనున్నట్లు తెలిసింది.

నూతన కమిటీతో జిల్లా కార్యదర్శి రెహానాబేగం

ఒక్కో విద్యార్థికి మెనూ ఛార్జీ రూ.20 ఇవ్వాలి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ ఛార్జీలు ఒక విద్యార్థికి 20 రూపాయలు ఇవ్వాలని మధ్యాహ్న భోజనం పథకం కార్మికుల యూనియన్ జిల్లా కార్యదర్శి షేక్ రెహానా బేగం తెలిపారు. గురువారం స్థానిక సిఐటియు కార్యాలయంలో మధ్యాహ్న భోజన కార్మికుల మండల మహాసభ నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ ఈ పథకంలో పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ.10వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి నెలా 5వ తేదీ లోపల వేతనాలు,బిల్లులు చెల్లించాలి. గ్యాస్ ప్రభుత్వం సరఫరా చేయాలన్నారు. మౌలిక వసతులు వంటషెడ్స్, మంచినీరు, గ్లౌజులు, మాస్కులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పనిచేసే చోట ప్రమాదం సంభవిస్తే ప్రమాద బీమా రూ. 20 లక్షలు చెల్లించాలన్నారు. హై స్కూల్లో పనిచేసే వర్కర్లకు జీతాలు ఇవ్వాలి. వర్కర్లకు సంవత్సరానికి రెండు జతలు యూనిఫాం ఇవ్వాలి. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా గద్దె ఎల్లమ్మ, కోరాబత్తిన నిర్మల, కోశాధికారిగా ఏవి గాయత్రి, ఏడుగురు సభ్యులతో మండల కమిటీ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి చల్లకొలుసు మల్లికార్జునరావు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు పరిశీలన

ప్రజాశక్తి-విడవలూరు:మండల పరిధిలోని విడవలూరులో ఇళ్ల స్థలాలను జెసి కార్తీక్ గురువారం ఆర్డిఓ వంశీకృష్ణ తో కలిసి పరిశీలించారు గతంలో ఇళ్ల స్థలాలు కేటాయించిన వారిని వారిని గుర్తించి అర్హులైన అందరికీ ఇళ్ల స్థలాలు కేటాయిస్తామ న్నారు.కార్యక్రమంలో ఆర్డిఓ వంశీకృష్ణ, తహశీల్దార్ చంద్రశేఖర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న దృశ్యం

సర్వేపల్లిలో సిఎం రిలీఫ్‌ఫండ్ 99 మందికి రూ.73.97.లక్షలు మంజూరు

ప్రజాశక్తి- నెల్లూరు ప్రతినిధి

కూటమి ప్రభుత్వం వచ్చాక సర్వేపల్లి నియోజకవర్గంలో ఇప్పటి వరకు 379 మందికి రూ.4 కోట్లు సాయం అందించామని సర్వేపల్లి ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. తాజాగా 99 మందికి , రూ 73.97 లక్షలు మంజూరు చేశారని తెలిపారు. , ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్‌తో కలిసి వేదాయపాళెంలో ఆయన కార్యాలయంలో చెక్కులు పంపిణీ చేశారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ముఖ్యమంత్రి సహాయనిధి అనే పదాన్ని ప్రజలు మరిచిపోయారని, జగన్ రెడ్డి ప్రభుత్వ తీరుతో డబ్బులు రాక విసుగెత్తిపోయిన కిమ్స్(బొల్లినేని), అపోలో వంటి ఆస్పత్రుల వారు ఆరోగ్యశ్రీ కింద సేవలందించలేమనే పరిస్థితికి వచ్చారన్నారు. ఫలితంగా ప్రజలు అప్పులు చేసి మరీ ప్రయివేటు ఆస్పత్రుల్లో వైద్యం పొందుతున్నారన్నారు. ఆ బిల్లులను ముఖ్యమంత్రి సహాయనిధికి పెడితే సిఎం చంద్రబాబు నాయుడు ఉదారంగా సాయం అందిస్తున్నారన్నారు. ఒక్కో నియోజకవర్గానికి కోట్లాది రూపాయల సాయం అందుతోందన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో జరిగిన ఒక మంచి కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని అజీజ్ అన్నారు.

నారుమళ్లు పెంచడానికి

పొగాకు బోర్డు అనుమతి తప్పనిసరి

ప్రజాశక్తి-కందుకూరు : పొగాకు నారుమళుడ్లపై ఒంగోలు విజిలెన్స్ ప్రాంతీయాధికారి ఎమ్. సత్యశ్రీనివాస్ కందుకూరు వేలం కేంద్రం 27 పరిధిలోని పోలినేనిపాలెం, ఉప్పలపాడు, వలేటివారిపాలెం గ్రామములో పెంచుతున్న నారుమడులను తమ బందంతో గురువారం తనిఖీ చేసినారు.ఈ క్రమములో విజిలెన్స్ అదికారి సత్యశ్రీనివాస్ మాట్లాడుతూ గత ఏడాది అనుభవాలను, పొగాకు రైతులు పొగాకు అమ్ముకొనుటకు ఎదురుకొన్న ఇబ్బందులను దష్టిలో ఉంచుకొని 2025-26 పంట కాలమునకు నారుమడి దశ నుండి పొగాకు బోర్డు పొగాకు పంట సాగును నియంత్రించే విధముగా చర్యలు చేపడుతుందని తెలిపారు. పొగాకు నారు మడులు వాణిజ్య సరళిలో పెంచే పొగాకు రైతులు , నారుమడి పెంపకము దార్లు తప్పని సరిగా పొగాకు బోర్డు కార్యాల యములో తమ నారుమడులను రిజిస్ట్రేషన్ చేయించు కొవాలని గరిష్టంగా ఒక రైతు 5 ఎకరములకు రిజిస్ట్రేషన్ పొందవచ్చని తెలిపారు. ప్రతి నారుమడుల వద్ద నారుమడి యజమానులు వారి నారుమడి రిజిస్ట్రేషన్ కు సంబంధించి విత్తనం రకం విత్తన మూలం, విత్తిన తేదీ , విత్తిన విస్తీర్ణం వివరములతో ప్లెక్సీ బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. పొగాకు బోర్డు రిజిస్ట్రేషన్ లేకుండా ఎవరూ నారుమడులను పెంచరాదన్నారు. టిబిఎస్ఆర్ నెం రకం పొగాకు నారును నారుమడి పెంపకం దారులు పొగాకు బోర్డులో రిజిస్టర్ అయిన రైతులకు కాకుండా రిజిస్ట్రేషన్ లేని వ్యక్తులకు నారును అమ్మరాదన్నారు. అలాగే పొగాకు రైతులు నారు కొనేటప్పుడు రిజిస్టర్ కాబడిన నారుమడుల నుండి నారును కొనుగోలు చేయాలన్నారు. విజిలెన్స్ బందంతో పాటు కందుకూరు-2 పొగాకు బోర్డు వేలం నిర్వహణాధికారి బి చంద్రశేఖర్, ఎస్‌జిఒ రాజగోపాల్ , క్షేత్ర సహాయకులు రామకష్ణ, జోష్న , ఆచారి బాబు పాల్గొన్నారు.

నారుమళ్లునును పరిశీలిస్తున్న దృశ్యం

హెచ్‌ఐవి నివారణపై అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు :

కందుకూరు టి. ఆర్. ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెడ్ రిబ్బన్ క్లబ్ నోడల్ ఆఫీసర్ సయ్యద్ షాలిమా సుల్తానా ఆధ్వర్యంలో హెచ్‌ఐవి, ఎయిడ్స్ వ్యాధుల నివారణపై అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి రీజనల్ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ పి. కిరణ్, డాక్టర్. పి ప్రసాద్,ఏరియా హాస్పిటల్ డాక్టర్ పి. స్టాలిన్, కన్సల్టెంట్ వి. సునీత , కే. లావణ్య ఎయిడ్స్ కంట్రోలర్ ప్రోగ్రామింగ్ స్టాఫ్ సందేశాలతో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కే హజరతయ్య, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారని కళాశాల ప్రిన్సిపాల్ షేక్ నాగూర్ వలి తెలిపారు.

కరపత్రం ఆవిష్కరిస్తున్న దృశ్యం